www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023



30న బివి రాఘవులు రాక

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 30వ తేదీన నెల్లూరు నగరానికి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు రానున్నారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ ప్లీనరీ సమావేశం జరుగుతుందన్నారు. జిల్లా కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్తలు, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ప్రాక్షన్ కమిటీ సభ్యులు సమయపాలన పాటించి సకాలంలో హాజరు కావాలని కోరారు.



బివి రాఘవులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు

జాతీయ రహదారికి సున్నం..!

భూసేకరణ పేరుతో భారీగా కన్నం - రెవెన్యూ అధికారుల లీలలు

ప్రభుత్వం భూ రీసర్వేలో రెవెన్యూ అధికారులు లీలలు ప్రదర్శిస్తున్నారు. పట్టా కలిగిన రైతుల వద్ద నుంచి ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు. ఎకరానికి కనీసం రూ.25 వేలకు తక్కువ కాకుండా కింద స్థాయి అధికారులు నొక్కేస్తున్నారు. కొందరు అధికారపార్టీ నేతలతో కలిసి యథేచ్ఛగా గ్రామాల్లో పేద రైతుల ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు. 2018లో ఎన్‌హెచ్-565 భూసేకరణలో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. రెండుసార్లు మ్యుటేషన్ చేయడంతోపాటు, జాతీయ రహదారిలో వెళ్లిన భూమి ఉన్నట్లు రీ రికార్డులు సృష్టించినట్లు తెలుస్తోంది. జాతీయ రహదారికి కొందరు కింద స్థాయి అధికారులు సున్నం పూసి, కన్నం వేసినట్లు తెలుస్తోంది.

నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి 565 ఉయ్యాలపల్లి వద్ద దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా భూసేకరణ జరుపుతారు. 2018లో తిరుపతి- హైదరాబాద్ జాతీయ రహదారి 565 కింద రోడ్డు నిర్మాణం జరిగింది. 2020 ఈ రహదారి పూర్తి చేశారు. దొర్నాల టి జంక్షన్ నుంచి వెంచలకోన సెక్షన్ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కలువాయి మండలం, ఉయ్యాలపల్లి గ్రామం మీదుగా నిర్మాణం చేశారు. ఈ మార్గం నుంచి వెళ్లే క్రమంలో అనేక గ్రామాల్లో రైతుల నుంచి పట్టా, మెట్ట భూములను స్వీకరించారు. భూసేకరణ చట్టం పరిధిలో మార్కెట్ ధర ప్రకారం రైతులకు 2018 మార్చి 8న చెక్కులు పంపిణీ చేశారు. రైతులు కష్టమైన ప్రజాప్రయోజనాల దృష్ట్యా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారు. ఇవే భూములకు మళ్లీ 2020 మరో సారి అధికారులు రికార్డులు సృష్టం పరిహారం పంపిణీ చేసి, అందులో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించారని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పట్టా భూములను రికార్డుల్లో ఎక్కించడానికి పెద్ద ఎత్తున కొందరు రెవెన్యూ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఎక్కడ తమ భూములకు ఇబ్బందులు సృష్టిస్తారోననే భయంతో గుట్టుచప్పుడు కాకుండా చేసుకుంటున్నారు. ఉయ్యాలపల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఇచ్చిన భూములను రీ సర్వేలో మళ్లీ రికార్డుల్లో చేర్చారని విమర్శలు వస్తున్నాయి.

జాతీయ రహదారికి సున్నం..రైతులకు కన్నం..!

ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కలువాయి మండలం, ఉయ్యాలపల్లి గ్రామ పరిధిలో రెవెన్యూ రికార్డులను కొందరు అధికారులు తారుమారు చేస్తున్నారని తెలుస్తోంది. 2018లో జాతీయ రహదారి 565కి ఇచ్చిన భూములకు కొంత రికార్డుల్లో కలిపినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి కొందరు అధికారులు భారీ ముడుపులు తీసుకున్నట్లు సమాచారం. గాలం శ్రీనివాసులకు 2018కి ముందు సర్వేనెంబర్ 52-2-2లో 2.84 సెంట్లు విస్తీర్ణం ఉండేది. జాతీయ రహదారి 565 భూసేకరణ కింద 1.88 సెంట్లు ఇచ్చారు. 0.96 సెంట్లు ఉండాలి. రెవెన్యూ అధికారులు రీ సర్వేలో ఎల్పి నెంబర్స్ 351,377,256 కింద 3.88 సెంట్లు రికార్డుల్లో పెట్టారు. గాలం వెంకట రమణయ్యకు సర్వేనెంబర్ 52-2-1లో 1.11 సెంట్లు ఉండేది. 0.62 సెంట్లు భూ సేకరణలో కోల్పోయారు. 0.49 సెంట్లు ఉండగా, రికార్డులో ఎల్పి నెంబర్ 257,252 కింద 0.85 సెంట్లు చూపించారు. వి. లక్ష్మీదేవి కి సర్వేనెంబర్ 32-1, 35-2, 39, 40-1 క్రింద 1.38 సెంట్లు ఇచ్చారు. 4.18 సెంట్లు ఉండాలి. ఎల్పి 70, 483 క్రింద 4.41 సెంట్లు ఉన్నట్లు రికార్డులు సృష్టించారు. ఎన్. రవీంద్రబాబు కు సర్వే నెంబర్ 31-1, 31-2,31-3,32-3,40-6 క్రింద 3.23 సెంట్లు ఉండేది. 0.19 సెంట్లు పోను, 3.04 ఉండాల్సి ఉండగా, రికార్డులో 3.16 సెంట్లుగా రికార్డు చేసినట్లు తెలిసింది. పి.నరసింహులు అతనికి 0.59 సెంట్లు భూమి ఉండగా, రీ సర్వేలో సర్వేనెంబర్ 51-1లో 2.43 సెంట్లు చూపిం చినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఓ వైపు రహదారి భూసేకరణలో పరిహారం తీసు కోవడం తోపాటు, మళ్లీ రికార్డులో భూములు చేర్చారు. అవి ఎక్కడున్నాయి. ఎలా వచ్చాయో తెలియక గ్రామస్తులు తికమక పడుతున్నారు. కొం దరు అధి కారుల చేతివాటంతో రీ రికార్డు పరిస్థితి గంద రగోళంగా మారినట్లు తెలుస్తోంది. ఉన్నతాధి .కారులు దృష్టిపెడితే వాస్తవాలు బయటపడే అవకాశం కనిపిస్తోంది.

అవార్డు అందుకుంటున్న తీర్థప్రియ

విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీలోని వాకమళ్లవారి పాలెం గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనాథ్‌రెడ్డి కుమార్తె ఎ. తీర్థప్రియ ఆర్చరీలో ప్రతిభ కన భరిచింది. అండర్ 19 ఎస్‌జిఎఫ్ స్టేట్ చాంపియన్ షిప్ జాతీయ ఆర్చరీలో రెండో స్థానంలో నిలిచింది.కడపలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆమె త్వరలో గుజరాత్‌లో జగిగే జాతీయ క్రీడల్లో పాల్గొననుంది. కోచ్ రాజు సహకారంతో తీర్థప్రి య క్రీడల్లో రాణించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని బలిజపాలెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం ప్రియంవద పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే సంక్షేమ పథకాలు ప్రజలకు ఏవైతే అందుతున్నాయో వాటిని తెలియజేయడం కోసమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభు త్వ పథకాలపై అందరు అవగాహన కలిగివుండాలన్నారు.మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాకేష్ , ఎమ్ పి హెచ్ ఈ ఓ , షేక్ ఆరిపుల్లా ఉన్నారు.

విద్యుత్ నిరంతరాయం..!

గొలగమూడి, కొరుటూరు ఉప కేంద్రాలు - వర్చువల్‌గా సిఎం జగన్ ప్రారంభం



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : రాష్ట్రంలోని రైతుల వ్యవసాయ అవసరాలకు, పరిశ్రమలకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరా యంగా అందిం చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో అనేక సంస్కర ణలకు తీసుకురావడం జరుగు తున్నదని సిఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ఆయన రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాల పరిధిలోని 28 ప్రాంతాల్లో 3,099 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన 12 విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభించారు. 16 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలకు, కడపలో ఏర్పాటుచేయనున్న 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి, అనంత పురంలో ఏర్పాటు చేయనున్న 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా జిల్లాలోని వెంకటాచలం మండలం గొలగమూడి వద్ద రూ.48.07 కోట్ల వ్యయంతో నిర్మించిన 132-33 కెవి విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి , జెడ్పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ, జెసి కూర్మానాథ్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు. గొలగమూడి , నెల్లూరు రూరల్, సిటి, ఇందు కూరుపేట, టిపి గూడూరు మండల ప్రజలకు నిరంతరాయంగా కరెంట్ ఇస్తామని మంత్రి కాకాణి తెలిపారు. ఇందుకూరుపేట మండలం, కొరు టూరులో 38.98 కోట్ల రూపాయలతో నిర్మించిన 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కొరుటూరులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్, ఇందుకూరుపేట జెడ్‌పిటిసి సభ్యులు జయలక్ష్మి, ఎం.పి.పి శంకరయ్య, కొరుటూరు ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కొరుటూరు సర్పంచ్ కష్ణవేణి, మండల కన్వీనర్ ఎం. శ్రీనివాసులు రెడ్డిలతో కలసి ఆవిష్కరించారు. ఈ విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు వలన ఇందుకూరుపేట, టిపి గూడూరు మండలాలకు సంబంధించి కొత్తూరు, ఇందుకూరుపేట, నరసాపురం, కోడూరు, సౌత్ ఆములూరు, పోట్లపూడి, జగదేవిపేట, లేబూరు, కొమరిక, గంగపట్నంలకు చెందిన వినియో గదారులకు నాణ్యమైన విద్యుత్ లభించడంతో పాటు విద్యుత్ లైన్ల పొడవు తగ్గడంతో లోవోల్టేజీ సమస్య తగ్గి వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు విద్యుత్ అందించే సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన వివరించారు. భవిష్యత్తులో ఇందు కూరు ్ఎట, టిపి గూడూరు మండలాలలో, పరిసర ప్రాంతాలలో రాబోవు పరిశ్రమలకు కూడా నాణ్య మైన విద్యుత్ అందించుటకు అవ కాశం ఉంటుం దని తెలిపారు. విద్యుత్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు బలరామమూర్తి, జనార్ధన్ రెడ్డి, మధు, సునీల్ కుమార్, కిరణ్, హేమలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : తూర్పుగోదావరి జిల్లా అమలాపురం పట్టణంలో మంగళవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగింది. ఈ పాద యాత్రలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఆయన వెంట నడిచారు.ఈ సందరభంగా లోకేష్ నాగేశ్వరరావుని కందుకూరు నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వరరావు కందుకూరులో చేస్తున్న టిడిపి కార్యక్రమాలను వివరించారు.

మోహన్ కిషోర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి వితరణ వాదిగా గుర్తింపు పొందారు. కరోనా కాలంలో ఇబ్బంది పడుతున్న ఎంతోమందికి ఆహారాన్ని, నిత్యావసరాలను అందించి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. సురేష్ రెడ్డి అగర్తలలోని ఎన్ఐఐటిలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న సురేష్ రెడ్డి చిన్న కుమారుడు మోహన్ కిషోర్ రెడ్డి సేవా కార్యక్రమాల్లో తన తండ్రి బాటనే అనుసరించడం అభినందనీయం. మోహన్ కిషోర్ రెడ్డి తన జన్మదిన వేడుకలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా మహాదేవపురం గ్రామంలోని యానాది సంఘం లోని 40 కుటుంబాలలోనీ 150 మందికి అన్న, వస్త్రదానం చేశారు. కుటుంబ సభ్యులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

వస్త్రదానం చేస్తున్న దృశ్యం

డాక్టర్ గోగినేని వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరుకి చెందిన ప్రముఖ డాక్టర్ గోగినేని వెంకటేశ్వర్లు మృతిచెందాడు. వెంకటేశ్వర్లు మంచి వైద్యసేవలందించి గుర్తింపు తెచుకున్నారు. ఆయన మృతిపట్ల హోమియో వైద్యులు డాక్టర్ మువ్వా కొండయ్య, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వైద్య రంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. వెంకటేశ్వర్లు అకాల మరణానికి చింతిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కాలువలో పడి ఒకరు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : నడుచుకుంటూ పోతున్న ఓ వ్యక్తికి ఫిడ్స్ రావడంతో రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాలువలో పడి మృతిచెందిన సంఘటన గుడ్లూరు మండలం తెట్టు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని సాలిపేట గిరిజన కాలనీకి చెందిన ఆశా వర్కర్ భర్త దినేష్(50) అనే వ్యక్తి తెట్టులో నుంచి వెళ్తూ మార్గ మధ్యలో పిడ్స్ రావడంతో రోడ్డు పక్కన సైడ్ కాలంలో పడిపోయాడు. ఎవరు గమ నించకపోవడంతో ఆ వ్యక్తి మతి చెందాడు.పోలీసులు విచారణ జరుపుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు కషి చేయాలని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సూచించారు. మంగళవారం జడ్.పి. సమావేశ మందిరంలో జెడ్‌పి వైస్ చైర్ పర్సన్ చిగురుపాటి ప్రసన్న అధ్యక్షతన నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి శాఖలు చేపట్టిన అభివద్ధి పనులు, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివద్ధి పనులపై స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, చైర్ పర్సన్ కి, స్థాయి సంఘాల సభ్యులైన జెడ్‌పిటిసిలకు తెలిపారు. వివిధ స్థాయి సంఘాల్లోని సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు అద్భుతంగా ఉన్నాయని, అయితే గ్రామాల నుండి సమీప పట్టణాలకు, మండల కేంద్రాలకు అనుసంధానమైన రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉందని సభ్యులు చైర్ పర్సన్ దష్టికి తీసుకువచ్చారు. జెడ్‌పి చైర్ పర్సన్ అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి ఇతోధికంగా కషి చేయాలన్నారు. ఆయా పథకాల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ భూపతి చిరంజీవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీధర్, హౌసింగ్ పిడి నాగరాజు, వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి, డి ఇ ఓ గంగా భవాని, సర్వ శిక్ష ఎపిడి ఉషారాణి ఉన్నారు.

విద్య, వైద్య రంగాలపై ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి' చర్చ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : నెల్లూరు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం జెడ్‌పి కార్యాలయంలో జరిగింది. జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్య, వైద్య రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా విద్యాశాఖలో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంపై డిఇఓతో చర్చించారు ఆ షోకా కాజ్ నోటీసుల విషయంలో ఉపాధ్యాయులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వివరణలతో సరిపెట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధి కారులతో మాట్లాడి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేయడంలో నెల్లూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలవడంపై వైద్య శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రీ ప్రైమరీలో స్కూల్స్ లో మెర్జ్ అయిన అంగన్‌వాడీ సెంటర్ లలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కనిగిరి రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనక కార్తీక మాసంలో మాలధారణ స్వాముల అన్న ప్రసాద వితరణ కోసం శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. మంగళవారం కీర్తిశేషులు బొగ్గవరపు శ్రీనివాసుల శ్రేష్ఠి జ్ఞాపకార్థం వారి కుమారులు బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, రమేష్ దంపతులు రూ 1,11,116లు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులకు అందజేశారు. అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, దాసరి శ్రీనివాసులు, మాదాల వెంకటేశ్వర్లు,ఉన్నం వీరాస్వామి, ఇస్కాల వెంకట నరసింహం ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

మృతిచెందిన ఉపాధ్యాయుడు ఉమా శంకర్

ప్రజాశక్తి -పొదలకూరు

మండలంలోని మండలం చాటగొట్ల- బిరదవోలు క్రాస్ రోడ్డు వద్ద స్పీడ్‌బ్రేకర్ వద్ద బైక్ బోల్తాకొట్టడంతో ఉపాధ్యాయుడు మృతిచెందాడు.ఈ సంఘటన మంగళవారం జరిగింది. వివరాల మేరకు నెల్లూరుకు చెందిన ఉమా శంకర్ (55) ప్రభుత్వ ఉపాధ్యాయుడు పొదలకూరు రామ్ నగర్ పాఠశాలలో విధుల నిర్వర్తిస్తున్నాడు. విధులకు వస్తున్న క్రమంలో రోడ్డుకడ్డంగా వేసిన పెద్ద స్పీడ్ బ్రేకర్ దాటుతుండగా బైక్ అదుపుతప్పి పడిపోయింది. దీంతో ఆయన అక్కడికక్కడే మతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఉపాధ్యాయుడు మతి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వల్ల జరిగిందని అందుకు కారణం అయిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అనధికారికంగా స్పీడ్ బ్రేకర్

ఓ వ్యక్తి తన స్వార్థం కోసం రోడ్డుకు అడ్డంగా వేసిన స్పీడ్ బ్రేకర్ ఓ పాధ్యాయుడి పాలిట మత్యువులా మారింది. పంచాయతీ రాజ్ రోడ్డుపై పైప్ లైన్ కోసం తీసిన గుంతపై స్పీడ్ బ్రేకర్ వేయడంతో మోటార్ బైక్‌పై వెళ్ళుత్న పాధ్యాయుడు అదుపు తప్పి పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆ రథారిలోవెళ్తే దూరం తగ్గుతుందని ఉద్యోగస్తులు ఉదయం, సాయంత్రం వెళ్తూ ఉంటారు. శని, ఆదివారాలు సెలవులు కావడంతో అక్కడ స్పీడ్ బ్రేకర్ వేసిన విష యం ఉద్యోగులకు తెలియలేదు. అక్కడ స్పీడ్ బ్రేకర్ రాత్రికి రాత్రి వేశారు. ఈ విషయం ఆర్ అండ్ బి శాఖ అధికారులకు తెలీదు.

ఎపిటిఎఫ్ సంతాపం

మండలంలోని రామనగర్ ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్‌ఎం గా పనిచేస్తున్న నాగిశెట్టి ఉమా శంకర్ విధుల్లో భాగంగా చాటగోట్ల నుంచి బిరద వోలు వెళ్లే రోడ్డు మార్గంలో నిర్మించిన అనధికార స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదానికి గురై మృతిచెందాడు. నాపూరు ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర సహాయకునిగా పనిచేస్తున్న కదిరి .కష్ణయ్య అనారోగ్య రీత్యా మతి మృతి చెందారు. ఇద్దరు ఉపాధ్యాయులను కోల్పోవడం ఉపాధ్యాయ రంగానికి తీరని లోటని ఎపిటిఎఫ్ పేర్కొంది. వారి కుటుంబాలకు సంతాపం తెలిపింది.

నీట మునిగిన నిమ్మ మార్కెట్ యార్డు

అవస్థలు పడుతున్న వ్యాపారులు

ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లాలో పెద్ద మార్కెట్ అయినా పొదలకూరు వ్యవసాయ నిమ్మ మార్కెట్ యార్డు నీటిమునిగింది. పాలకులు, అధికారులు గాలికొదిలేశారు. మార్కెట్ యార్డ్ స్థానికంగా ఏర్పాటై రెండు దశాబ్దాలు గడుస్తోంది. ఇప్పటికీ మెరుగైన సౌకర్యాలకు నోచుకోలేదు. చిన్నపాటి వర్షం కురిసిన నిమ్మ మార్కెట్ యార్డులోని దుకాణాలను నీట మునుగుతున్నాయి. గత ప్రభుత్వ హాయంలో 2016లో 24 దుకాణాలు నిర్మించి నిమ్మ వ్యాపారస్తులకు అప్పజెప్పింది. కావాల్సిన ప్రహరీ గోడ, రోడ్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మ మార్కెట్ యార్డుపై ప్రత్యేక చోరవ చూపకపోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. రోడ్లు ఎత్తుగా ఉండడం, డ్రెయినేజీ కాలవలు లోతట్టు గా ఉండడంతో చిన్నపాటి వర్షం కురిసిన డ్రెయినేజీ నీళ్లన్నీ దుకాణాల్లోకి ప్రవహిస్తున్నాయి. దీంతో తోతట్టులో ఉన్న దుకాణాలన్నీ నీటిలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షపు నీటితో దుకాణాలన్ని మునిగి పోవడంతో , వ్యాపార కార్యకలాపాలన్నీ స్తంభించి పోతు న్నాయి. ఎఎంసి సెక్రటరీకి తమ సమస్యను పలు మార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్లో ఉండే 47 దుకాణాల్లోలో 9 దుకాణాలు పూర్తిగా చిన్నపాటి వర్షానికి మునిగిపోతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా డ్రెయినేజీ కాలువలు ఎత్తు లేపి నిమ్మ కాయల కొట్లు మునిగిపోకుండా చూడాలని కోరుతున్నారు. నిమ్మ మార్కెట్ యార్డులో గతంలో పెట్టిన ప్రహరీ గోడ గేటు కూడా పూర్తిగా విరిగిపోయిందని, నూతన గేట్లను అమర్చాలని వ్యాపారులు విన్నవించారు.



పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పట్టణంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను నెల్లూరు రోడ్డులోని బిసి భవన్‌లో ఘనంగా బిసి సంక్షేమ సంఘం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలేసేవలను కొనియాడారు. మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు పముజుల శంకరయ్య మన్నారపు రవి, మాడ రాధాకష్ణ ఉన్నారు

పొదలకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల అభ్యున్నతికై కషి చేసి ఒక గొప్ప సామాజిక సేవకునిగా, సంఘసంస్కర్తగా అనేక విప్లవాత్మకమైన మార్పులను ఆనాడే తీసుకువచ్చిన మహనీ యుడు అని కొనియాడారు. వైసిపి ముఖ్య నాయకులు ఉన్నారు.

కోటారెడ్డి భవన్‌లో.. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కారక్రమంలో కోటారెడ్డి భవనంలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా వక్తలు మహాత్మా జ్యోతిరావు పూలే భావజాలంతో యువత స్ఫూర్తి పొందాలి అని సూచించారు. జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ధమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ భోది, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ , సిపిఐ కార్యదర్శి బూసి సురేష్, అంబేద్కర్ అథ్లెటిక్ అండ్ డ్రమటిక్ అసోసియేషన్ మాజీ అధ్య క్షుడు గేరా చిరంజీవి, ఎ.ఐ.వై.యప్ రాష్ట్ర నాయకులు హుస్సేన్ ఉన్నారు.



'మా నమ్మకం నువ్వే జగన్'

కందుకూరు : మండలంలోని కోవూరు గ్రామ సచివాలయ పరిధిలో 'మా నమ్మకం నువ్వే' జగనన్న" 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచనతో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి వైసిపి జెండాను ఆవిష్కరించారు. కోవూరు సచివాలయంలో ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ధి పొందింది తెలియజేసేలా సంక్షేమ పథకం బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కోవూరు గ్రామ సర్పంచ్ సచివాలయం ఆవుల మాధవరావు అధ్యక్షత వహించగా కందుకూరు మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు, జెసిఎస్ కో ఆర్డినేటర్ చీమల వెంకట రాజా, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, జి.మేకపాడు

సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య, జెడ్పీటీసీ ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసరావు , ఎంపీపీ ప్రతినిధి ఇంటూరి మాధవ రావు, కోవూరు ఎంపీటీసి సుందరరావు , కోవూరు మాజీ సర్పంచ్ నేలకూరి మాల్యాద్రి, కోవూరు సచివాలయం కన్వీనర్లు దారుకుమల్లి నాగేంద్రమ్మ, రామాంజనేయులు ఉన్నారు.

ఉలవపాడు : మండలంలోని కరేడు గ్రామ సచివాలయం -2 పరిధిలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ పాల్గొని సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. తొలుత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కరేడు సర్పంచి చేవూరు వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జెసిఎస్ మండల కన్వీనర్ వెంచర్ల ధనకోటి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి ఉన్నారు.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో ఎక్కువ ధరల విక్రయాలు, నాణ్యతలేని తినుబండారాల అమ్మకాలపై వరికుంటపాడు మండల ఎపి కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు మంగళవారం తహశీల్దార్ ఎన్.మల్లికార్జున రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇసి మెంబర్ చల్లగాలి వెంకట్‌మోహన్ మాట్లాడుతూ మండలంలో కొంతమంది కూల్ డ్రింక్స్, కిరాణా వ్యాపారులు అధిక ధరలో అమ్మకాలు చేస్తున్నారన్నారు. పాఠశాలలు, గృహ నివాసాలకు సమీపంలో నాణ్యతలేని తినుబండారాలు తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారన్నారు. నాణ్యతలేని తినుబండారలు తిని విద్యార్థులు, ప్రజలు అనారోగ్యాన్ని గురవుతున్నారన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పిమల్లికార్జున, మండల ఇసి మెంబర్స్ వై.సూర్యనారాయణ, ఎస్.మధు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం పనిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

కేంద్ర ఎన్నికల నిబంధనల ప్రకారం సిబ్బంది పనిచేయాలని తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలు సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు చేర్పులు మార్పులు తొలగింపులు వంటి అంశాలలో సరైన ఆధారాలతో సిబ్బంది అలసత్వం వహించకుండా విధులు నిర్వహించాలన్నారు. మండల పరిధిలోని 36 పోలింగ్ స్టేషన్‌లో సంబంధించి ఓటర్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి శ్యామ్, బిఎల్ఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పక్కాగా అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు డివిజన్లోని ఐదు మండలాల పరిధిలో అంగన్‌వాడీ సెంటర్లకు మన అంగన్‌వాడీ నాడు - నేడు రిపేర్లు కింద మంజూరైన సెంటర్లను పక్కా రికార్డులతో నిర్మాణాలు చేపట్టాలని సమగ్ర శిక్ష అభియాన్ అంగన్‌వాడీ నోడల్ అధికారి కె.మూర్తి తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లతో ఆయన మన అంగన్‌వాడీ నాడు-నేడు పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ జిల్లాకి 959 అంగన్‌వాడీ సెంటర్లు రిపేర్లకు మనబడి నాడు - నేడు స్కీం కింద ఎంపికైనట్లు తెలిపారు. ఈ మరమ్మతులు నిర్వహించే క్రమంలో ప్రతీపైసా రికార్డులు మెయింటైన్ చేయాలని ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని పక్కాగా రికార్డులు తయారు చేసుకొని ఉండాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఐదు మండలాల అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రత్నకుమారి, కేశవ నారాయణమ్మ, పద్మ, రమాదేవి, కస్తూరి, విజయ లక్ష్మి, సురేఖ, శారద, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రకృతి వ్యవసాయంతో ప్రజలకు ఆరోగ్యం అందించవచ్చని మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని సంఘమిత్ర కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. తక్కువ పొలంలో తక్కువ నీటితో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. సమావేశంలో ఇంటర్నల్ రిసోర్స్ పర్సన్ సుబ్బరాయుడు, ఎపిఒ వెంకమ్మ, సిసిలు మాలకొండయ్య, శీను, విజయమ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓలు సక్రమంగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

బిఎల్ఓలు, వలంటీర్లు తమకు కేటాయించిన ఎన్నికల విధులను తప్పనిసరిగా నిర్వహించాలని ఆర్డీఒ మధులత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఓటరు డేటాపై బిఎల్ఓలు, వలంటీర్లతో ఆమె సమావేశమయ్యారు. వలంటీర్లకు కేటాయించిన 50కుటుంబాలలో ఎంతమంది జనాభా ఉన్నారో అని తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ఏపోలింగ్ స్టేషన్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నారో బిఎల్ఓలను అడిగారు. ఒకే పేరుతో రెండు ఓట్లు, మృతి చెందినవారి పేర్లు తొలగించాలన్నారు. మూడు పోలింగ్ స్టేషన్లలో ఫారం 7అప్లికేషన్లు 26 పెండింగ్ వున్నాయని ఆమె తెలిపారు. అనంతరం ఆమె పట్టా భూమిలో ఇంటి నివేశ స్థలం ఉండగా పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ ఆనంద రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

'అడుదాం ఆంధ్ర' సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలో డిసెంబర్‌లో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమల శాఖ డిఎం ఆఫీసర్ కెపి సుధాకర్ తెలిపారు. కోవూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఆయన ఈ క్రీడా పోటీలకు సంబంధించి ఎంపిడిఒ శ్రీహరితో ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం ఆయన పాటూరు గ్రామ సచివాలయంలో ఈ పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులున్నారు.

ఎంఎల్ఎపై విమర్శలు తగవు

ప్రజాశక్తి-దగదర్తి

కనీస అర్హత లేని వ్యక్తులు కూడా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందని దగదర్తి ఎంపిపి తాళ్లూరు వెంకటకృష్ణ ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రంగనాయుడుపాలెంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మండలంలో తరచూ గ్రావెల్ తవ్వకాలు చేపట్టిన నాయకులు టిడిపి నాయకులను ఎద్దేవా చేశారు. విమానాశ్రయ భూముల పరిహారంలో వాటాలు నిజమైన లబ్ధిదారులకు వదలివేసి నకిలీ వారికి పరిహారం పంపిణీ చేసి వారి వద్ద నుండి వాటాలు వసూలు చేసినవారి నైజం తమది కాదన్నారు. మంగళవారం మండలంలోని రంగనాయుడు గ్రామంలో పల్లెపై కార్యక్రమం చేపట్టారు. దామవరం కేశేనంట గ్రామ పరిధిలో విమానాశ్రయ భూముల కోల్పోయిన నిరుపేదలు కొంతమంది టిడిపి నాయకులు వాటాలు ఇవ్వకపోవడంతో పరిహారం అందకుండా చేశారని నేటికీ భూముల విలపిస్తున్నారని తమ దగ్గరకు వచ్చి గోడు వెళ్లబోసుకుంటున్నారని దానికి సమాధానం చెప్పి తీరాలన్నారు. కార్యక్రమంలో మండలి సర్పంచ్ బాలయ్య, ధర్మవరం సర్పంచి భాస్కర్ రెడ్డి, తేలుకుంట సర్పంచ్ గిరినాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని అయ్యప్ప స్వాములు శివాలయం నుండి సత్రం సెంటర్, బస్టాండ్, సోమశిల సెంటర్ మీదుగా ఆర్టిసి డిపో వరకు అయ్యప్ప స్వామి గ్రామోత్సవ కార్యక్రమం అయ్యప్ప స్వామి పాటలతో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు డాక్టర్ చిల్లాల సురేష్ ఆధ్వర్యంలో అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, వేముల శ్రీనివాసులు రవి, తదితరులున్నారు.

సిఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం అమలు

జెండా ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న ఎంపిపి కేత

జలదంకిలో..

వైసిపితోనే అభివృద్ధి : మావులూరి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : వైసిపి ప్రభుత్వంతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి మండల అధ్యక్షులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కుడితిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మావులూరు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జెండాను ఆవిష్కరించి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి సిఎం అయిన తర్వాత ఆయన చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చారన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులకు నేరుగా చేరుతుందని కుల,మత, పార్టీల తారతమ్యాలు చూడకుండా నిస్వార్థంగా ప్రతీ పథకం లబ్ధిదారులకు అందుతుందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు సురేష్, మెట్ట వెంకటరామిరెడ్డి, ఎస్.కె.సబ్జాన్, గొల్లపోతు నారాయణ, మాతూరు శేషారెడ్డి, గొల్లపోతు నాగూర్, ఎల్లం శ్రీనివాసులరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా : కేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామస్వామిపల్లి సచివాలయంలో 'పల్లెకు పోదాం' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా జగనన్న అమ్మఒడి, రైతు భరోసా, ఆసరా, పెన్షన్ కానుక మొదలైన 25 సంక్షేమ పథకాల ద్వారా నేరుగా డిబిటి ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చుతున్నట్లు తెలిపారు. ఎనిమిది రకాలైన పథకాలు పరోక్షంగా నాన్ -డిబిటి ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సచివాలయాల్లో అందజేస్తున్న సర్వీసుల గురించి కూడా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా తెలియజేశారు. సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో గుర్తించిన ప్రతి సమస్యను అవగాహన చేసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మునుపెన్నడూ లేని విధంగా రామస్వామిపల్లి సచివాలయం పరిధిలో ఈ నాలుగు సంవత్సరాలలో రూ.11 కోట్ల 43 లక్షల సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఖర్చు చేసినట్లు, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా నిరంతరం శ్రమిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా వివరించారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ ప్రభుత్వం దృష్టి సారించి పనులు నిర్వహించినట్లు, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.20 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రజా ప్రతినిధులు అధికారులు ఆవిష్కరించారు. అనంతరం ఎంపిపి చేతుల మీదుగా వైసిపి పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంపత్ రమణమ్మ, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎఒ శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి : రావి ప్రసాద్

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు జరగాలంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో ఉన్న సచివాలయం వద్ద సర్పంచ్ రవి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలకు సంక్షేమ పథకాలు రావాలంటే ఎన్నో ఇబ్బందులు పడే వారనీ, అర్హత ఉన్న కూడా పథకాల కోసం ప్రజలు ఎదురు చూసే వారన్నారు. జన్మభూమి కమిటీలో సంతకాలు లేకపోతే ఆ పథకాలు అందేవి కావన్నారు. జగనన్న పాలనలో పార్టీలకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి నాయకులతో కూడా సంబంధం లేకుండా వలంటీర్ల ద్వారానే పథకాలు అందుతున్నాయన్నారు. అలాంటి నాయకున్ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. అలాంటి నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 33 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తదుపరి వైసిపి జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.సింగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, జలదంకి సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు తమ్మినేని సతీష్ బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు గుర్రం జగ్గయ్య నాయుడు, తిమ్మసముద్రం ఉపసర్పంచ్ గణాది రవిచంద్ర, వార్డు మెంబర్ రాధాకృష్ణ, మాజీ ఎంపిటిసి మాల్యాద్రి, నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి, పద్మనాభ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కె.రాజేష్, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

1న ఎస్ఎఫ్ఐ 'చలో కలెక్టరేట్'

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 1వ తేదీన చేపట్టే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రమణారెడ్డి భవన్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 1న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎంతో ఘనచరిత్ర కలిగిన విఆర్ కళాశాలలో డిగ్రీను పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వసతి విద్యాదీవెన బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థులంతా చలో కలెక్టరేట్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు కన్వీనర్ ఖాదర్ భాషా, కో కన్వీనర్ చక్రి, కమిటీ సభ్యులు కార్తీక్, మనోజ్, శ్రీను, రాజశేఖర్, జాహిద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

'సార్డ్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జవహర్ భారతి కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సార్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.బెనోమీ విద్యార్థులకు హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధిని గురించి వివరించారు. కార్యక్రమంలో కావలి సార్డ్ సి.సి.పి.యు, ఓ.ఆర్.డబ్ల్యూ.ఎస్ కె.హేమలత, డి.గౌతమి, బి.ప్రశాంతి, వై.శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సన్నీ, వైస్‌ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. 21వ వార్డులో మంగళవారం కావలి ఎం.ఎల్.ఎ. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికి, మంగళహారతులు ఇచ్చారు. ఇంటింటా శాలువాలు కప్పి, ఆహ్వానించారు. "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 193వ రోజు 4 సంవత్సరాలలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వార్డులోని 10 కుటుంబాల వారు వైసిపి పార్టీలో చేరారు. వారికీ ఎం.ఎల్.ఎ. పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. విద్యుత్ యూనియన్ నెల్లూరు రీజినల్ ప్రెసిడెంట్ ఆళ్ల కోటేశ్వరరావు ఎం.ఎల్.ఎ.ను తన ఇంటిలోనికి ఆహ్వానించి, సత్కరించారు. వైసిపి నాయకులు నువ్విశెట్టి జనేష్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కనుపర్తి రాజశేఖర్, పుత్తూరు నాగాచారి, షేక్. చెన్నయ్య, పార్థు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కోవూరు

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులు ఈ సీజన్‌లో వచ్చే పశువులు, మేకలు, గొర్రెలకు సంబంధించిన వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రీతి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు సచివాలయంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని సచివాలయాల్లో పశు సహాయకులు ఉన్నారని, ఏమైనా సమస్యలు ఉంటే రైతుభరోసా కేంద్రాలకు వచ్చి వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు. 1962 హెల్ప్ లైన్‌కు కాల్ చేసి తగు సహాయాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

నందవరం - ఉదయగిరి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న తాజుద్దీన్

నందవరం - ఉదయగిరి రోడ్డును వెంటనే పున:నిర్మాణం చేయాలని జెడ్‌పి కోఆప్టెడ్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళ వారం నెల్లూరు జెడ్‌పి సర్వసభ్య సమావేశంలో జెడ్‌పి కోఆప్టెడ్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ ఉదయగిరి - నందవరం రోడ్డును వెంటనే పునః నిర్మాణం పూర్తి చేసి ఉదయగిరికి శాశ్వతంగా మంచినీటి సరఫరా చేయడానికి ప్రాజెక్టు రూపకల్పన చేసి మంజూరు చేయాలన్నారు. శ్మశానం కైలాస వనంను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని సభాముఖంగా మెట్టప్రాంత ప్రధాన డిమాండ్‌లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం రోడ్డు భవనాలు సూపరింటెండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ టెండర్లు పూర్తి అయ్యాయని రోడ్డు పున:నిర్మాణం వెంటనే పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే మంచినీటి సరఫరా ప్రాజెక్టు మంజూరుకు చర్యలు తీసుకుంటామని సిఇఒ చిరంజీవి తెలిపారు.

పలుచోట్ల మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ప్రధానోపాధ్యాయులు సయ్యద్.హయ్యూల్‌హయ్యూమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరితో మహాత్మా అని పిలిపించుకున్న మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూం మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి సంఘ సంస్కర్తగా చెప్పుకొనబడే జ్యోతిరావు పూలే వెనకబడిన వర్గాలఅభ్యున్నతికి పోరాడి పాటుబడ్డాడన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతిరావు పూలేచిత్రపటానికి పువ్వులు, పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో శాంతకుమారి, శార్వాణి, అంజద్ అలి, కొండారెడ్డి, సాబిర, రజని, విజయలక్ష్మి, సుమన, జయప్రకాష్, మరియమ్మ ఏసురత్నం, సుబ్బయ్య, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో..

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారం ఘనంగా శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ ప్రసంగిస్తూ నిమ్నవర్గాల వారి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. నాటి సనాతన సాంప్రదాయాలను వ్యతిరేకించి అందరి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ ఈనాటి సమాజంలో విద్యార్థులు ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బైనబోయిన మోహన్ రావు మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశిష్ట సేవలకు జ్యోతిరావు పూలేని ప్రజలు మహాత్మునిగా కొనియాడారన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకులు పైడి కాంతారావు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత విద్య ద్వారానే సామాజిక రాజకీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికాంత్, కామర్స్ అధ్యాపకులు షేక్.రఫీ, మ్యాథ్స్ అధ్యాపకులు పి.వి.ఎస్ ప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు ఎన్.లోకేష్, అర్థశాస్త్ర అధ్యాపకులు బి.మాల్యాద్రి, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాలు, విద్యార్థులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

జనసేన ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారం జనసేన పార్టీ, కాపు సంక్షేమ సేనల ఆధ్వర్యంలో స్థానిక కావలి ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పూలే సామాజిక కార్యకర్త, తత్వవేత్త, సంఘ సంస్కర్త అని కొనియాడారు. కావలి కె.ఎస్.ఎస్. అధ్యక్షులు సాదు శ్రీధర్ మాట్లాడుతూ, పూలే భార్య సావిత్రి బాయి పూలేను విద్యావంతురాలని చేసి దేశ తొలిమహిళా ఉపాధ్యాయులుగా చేసిన ఘనత పూలేదన్నారు. కెఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో కాపు పెద్దలు తోటవెంకటశేషయ్య, పసుపులేటి చెంచయ్య, కె.ఎస్.ఎస్. ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, జనసైనికులు అమ్మిశెట్టి సుబ్బారావు, బచ్చు ప్రసాదరావు, కావలి రూరల్ నాయకులు లక్ష్మణ్, కెఎస్ఎస్ కావలి మహిళా అధ్యక్షురాలు కె.లక్ష్మి, వై.లక్ష్మి, కెఎస్ఎస్ కావలి ఉపాధ్యక్షులు కిష్టయ్య, పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం నాయకులు కావలి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర ట్రంకు రోడ్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సుదీర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో గొప్ప సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్య అవసరమని ముందుగానే గ్రహించి కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మత్స్యకార సంఘం రాష్ట్ర నాయకులు చిన్ని వరప్రసాద్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త ఉద్యమ కారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావుపూలే వితంతు పునర్వివాహాలు జరిపించారని తెలిపారు. బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఉరిటి గోవిందు మాట్లాడుతూ నిమ్నవర్గాల విద్య కోసం స్త్రీ విద్య కోసం కృషి చేశారని, మహిళల, అనాథ శిశువుల కోసం సేవా సదనం ప్రారంభించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లోకేష్ యాదవ్, శ్రీహరి గౌడ్, రమేష్, బిసి నాయకులు పాల్గొన్నారు.

'రామ్ సెంటర్'లో

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలోని పాఠశాలలో సంస్మరణ చేపట్టారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీ నవర్గాల మహిళలకు విద్య అవసరమని ముందుగానే గ్రహించి, కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావుపూలే వితంతు పునర్వివాహాలు జరిపించారన్నారు. మూఢ నమ్మకాల నిర్మూలన, కులవివక్ష, బాల్య వివాహాలు నిర్మూలన కోసం కృషి చేసిన పూలే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడని కొనియాడారు. సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ నిమ్నవర్గాల విద్య కోసం, స్త్రీ విద్య కోసం కృషి చేశారని, మహిళల, అనాథ శిశువుల కోసం సేవా సదనం ప్రారంభించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్‌రెడ్డి, టీచర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ దీనమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కృషి చేసిన సామాజిక దార్శనికులు మహాత్మా జ్యోతిరావు పూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మాజీ వైసిపి కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆనందరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎపిఒ సునీల్ కుమార్, శ్రీను, కత్తి.పద్మారావు, సచివాలయం కన్వీనర్లు నరసింహులు, నరసమ్మ, మండల సిబ్బంది, వలంటీర్లు సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణ స్త్రీ విద్యకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని జెవివి నాయకులు వేము పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌సి ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ భాండాగారి నారాయణరావు నేతృత్వంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన పూలే జీవిత విశేషాలను బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహబూబ్ బాషా, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మహనీయుడు జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను కోవూరు మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ప్రాథమిక విద్యావనరుల కేంద్రం ఉ ద్యోగులు ఉన్నారు.

నిరుపయోగంగా బజార్ సెంటర్ బస్‌షెల్టర్

- ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు బజార్‌సెంటర్‌లోని జాతీయ రహదారి సాయిబాబా గుడిపక్క ఉన్న షెల్టర్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడే మందు బాబులు వీరంగం చేస్తుంటారు. కోవూరు బజార్‌సెంటర్‌లోని బస్ షెల్టర్ వద్ద మద్యం షాపు ఉంది. అక్కడ ప్రయాణికులు వేచి చూడాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు చొరవతీసుకొని ఆ ప్రాంతంలో మద్యం షాపును దూరంగా ఉంచాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

బస్‌షెల్టర్

కోవూరు ప్రాంతంలో ఇటీవల రహదారులు వెడల్పు చేసే పనులు నిర్వహించారు. రహదారికి సమీపంలోని సాయిబాబా గుడి వద్ద ఉన్న బస్‌షెల్టర్ ఆ ప్రాంతం ప్రజలకు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఉన్న బస్ షెల్టర్ ఈ పనులు నిర్వహించే క్రమంలో నిరుపయోగంంకరంగా మారిపోయింది. ఇదే అవకాశంగా భావించిన కొంత మంది ఈ బస్‌షెల్టర్‌లో చెత్తాచెదారం వేసి నింపివేశారు. బాగా మురుగు ఏర్పడడంతో రాత్రి సమయాల్లో ఈ బస్‌షెల్టర్ మందు బాబులకు నిలయంగా మారిపోయింది. ఈ బస్‌షెల్టర్ విషయాన్ని ఆర్‌టిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పొంతన లేకుండా సమాధానం చెప్పి ఒదాట వేస్తున్నారు. ఏకంగా కోవూరు ప్రాంతంలో ఆర్‌టిసి సంస్థకు సంబంధించిన బస్‌షెల్టర్లు లేవని, రోడ్డు ఎన్‌క్రోచ్‌మెంట్ పనులు నిర్వహించే సమయంలో వాటిని పూర్తిగా తొలగించామని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ నిరుపయోగంగా మారిపోయిన బస్‌షెల్టర్‌ను శుభ్రపరిచి ప్రజలు, ప్రయాణికులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా కోవూరు ప్రాంతానికి చెందిన అనేక మంది ఉద్యోగులు కావలిలో పనిచేసేవారున్నారు. వీరు విధి నిర్వహణలో భాగంగా కావలికి వెళ్లేందుకు ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేందుకు, నాన్‌స్టాప్ బస్సులు ఎక్కాలన్నా ఇనమడుగు సెంటర్‌కు వెళ్లాల్సి వస్తుంది. ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్ బస్సులకు సాయిబాబా గుడి ప్రాంతంలో బెంగుళూరు, విజయవాడ, హైదరాబాద్ బస్సులు ఆపాలి. కండక్టర్ పాయింట్ ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది. ఆర్‌టిసి అధికారులు ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి సాయిబాబా గుడి వద్ద కండక్టర్ పాయింట్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 32 of 2023

Dr. దామవరపు ప్రమీల (alias) ప్రమీల రెడ్డి rep. by her GPA agent కడివేటి పెంచల రెడ్డి - వాది

Vs

3. షేక్.గౌస్ బాషా,
మరియు ఇతరులు - ప్రతివాదులు

నోటీసు

To,
D3. షేక్.గౌస్ బాషా, R/o లేక్‌వ్యూ కాలనీ, 3వ వీధి, నెల్లూరు-4.
D4. షేక్. చాన్ద్ బాషా, R/o లేక్‌వ్యూ కాలనీ, 3వ వీధి, నెల్లూరు-4.

పై తెలిపిన వాది పై నెంబరు కేసును సదరు దావా షెడ్యూలు ఆస్థిపై వారి హక్కును తీర్మానించమని మరియు **డాక్యుమెంట్ నెం. 8101/2008** అను డాక్యుమెంట్‌ను చెల్లదని తీర్మానించమని కోరుతూ మీ మరియు ఇతరులపై దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం **తే12-12-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10.30 ని॥లకు** పై వారి కోర్టులో స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్. శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE 2ND ADDL. SENIOR CIVIL JUDGE :VIJAYAWADA

I.P.No. 52 / 2023

1. **Koneru Srikar,** Proprietor, Vijaya Durga Rice Mill, Repalle, Guntur District. and others - Petitioners

Vs

R1. Avulapati Venkaiah, Proprietor, Kanaka Durga Agencies,
R2. Kudithipudi Annapurna, Wife of **K. Raghuram,** Managing Director, Harivillu Builders & Developers Pvt., - Respondents

Notice

R1. Avulapati Venkaiah, Son of **Krishnaiah,** Proprietor, Kanaka Durga Agencies, Door No. 48/17/12, Opp. Siddhardha Medical College, Nagarjuna Nagar, Vijayawada, Now Resident of Door No.4-3-163, Up Stairs, Mukunda Puram, Nawab Pet, Nellore.

పై నెంబరు పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో మీపై **I.P.No.52/ 2023** ను దాఖలు చేసియున్నారు. సదరు **I.P.**లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే14-12-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.కె.ఎస్. శ్రీనివాస మూర్తి, బి.ఎ., బి.ఎల్.,
ఎస్.నరసింహ రావు, బి.ఎ., బి.ఎల్.,
కె.ఎం.క్రిష్ణ, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్ల తరపు అడ్వకేట్స్, విజయవాడ.

మాట్లాడుతున్న కమిషనర్

అర్హులను గుర్తించి ఓటర్లుగా చేర్చండి...

ప్రజాశక్తి-నెలూరు సిటీ

నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులు అందరిని గుర్తించి, సంబంధిత ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితాలో చేర్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఎన్నికల విభాగం సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విభాగం అధికారులు, సూపర్వైజర్లు, ఎలక్షన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ వరకు సిటీ నియోజకవర్గ పరిధిలో అన్ని సచివాలయాలలో అర్హులైన ఓటర్ల నుంచి ఫారంలను సేకరించాలన్నారు. లింగ నిష్పత్తి అంచనాలను సమం చేస్తూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, నాట్ ట్రేసబుల్, మ్యారీడ్ విమెన్ వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. డబల్ ఎంట్రీలు లేకుండా ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఎన్నికల సిబ్బందిని సూచించారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా ఫారం 6 ద్వారా చేస్తున్న చేర్పులపై చర్యలను ఆయన ఆడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు ముసాయిదా జాబితాలో మార్పు చేర్పులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ. లు దేవి కుమారి, నిర్మలానంద బాబా, శ్రీనివాసులు, దశయ్య,మాధవి, సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎరువులను పిచికారి చేస్తున్న దృశ్యం

ఎరువులు సమతుల్యంగా వాడాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వరిలో రసాయన ఎరువుల నత్రజని, భాస్వరం, పొటాషియం)ను సమతుల్యంగా వాడాలని ఆత్మ డిడిఎ. శివన్నారాయణ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నచెరుకూరు రైతు భరోసా కేంద్ర పరిధిలో వరి పైర్లను డిడిఎ శివ నారాయణ, ఏడిఏ రాజకుమార్, ఇ ఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణలు పరిశీలించారు. శివ నారాయణ మాట్లాడుతూ రైతులు వరికి రసాయన ఎరువులను సమతు ల్యంగా వాడాలని తెలిపారు. నత్రజని ఎరువులను మూడు దఫాలుగా వేయాలని సూచించారు. నత్రజనిని నాటే ముందు దమ్ము లోను, నాటిన తర్వాత దుబ్బు చేసే దశలోనూ, అంకురం ఏర్పడే దశలోనూ వేసుకోవాలని శివన్నారాయణ తెలిపారు. బాస్వరం ఎరువులు దమ్ములో మాత్రమే వేయాలని, పొటాష్ ఎరువులను రెండు దఫాలుగా వేసుకోవాలని చెప్పారు. అధిక శాతం రైతులు పొటాషియం ఎరువును వాడటం లేదని, ఈ నేపథ్యంలో తప్పనిసరిగా పొటాషియం 30 కిలోలు ఎకరాకు వేసుకోవాలని సూచించారు. దీనిని రెండు దఫాలుగా వేసుకో వాలని వివరించారు. మొదటగా దమ్ములో సగ భాగం, మిగతా సగభాగం అంకురం ఏర్పడే దశలో అనగా మూడవ దశలో నత్రజని వేసేటప్పుడు వేసుకోవాలని తెలియజేశారు. పోటాష్ ఎరువు వాడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పైరు బెట్ట నుంచి, అలాగే పురుగులు, తెగుళ్ల నుంచి పైరు తట్టుకుంటుంద పేర్కొన్నారు. గింజ నాణ్యత, దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ధాన్యం బరువు పెరుగుతుందన్నారు. అనేక లాభాలు ఉన్నాయి. కాబట్టి రైతులు తప్పనిసరిగా పొటాషియం వాడాలని సూచించారు. ఏడిఎ రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు సాగు చేసే వరి పొలాల్లో భాస్వరం ఎరువులు భూమిలో ఎక్కువగా ఉన్నాయని, దాంతో తక్కువ మోతా దులో వేసుకోవాలని చెప్పారు. భాస్వరం ఎరు వులు ఎక్కువగా వేసుకుంటే జింకు లోపం వ స్తుందని దాంతో జింక్ సల్ఫేట్ కూడా ఎకరాకు 20 కిలోలు దమ్ములో వేసుకోవాలని సూచించా రు. ఈ సందర్భంగా అధికారులు అన్నం సురేంద్ర గౌడ్ వరి పొలంలో నానో డిఎపి ఏ విధముగా వాడాలో రైతులకు తెలియజేశారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

విచారణ పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

గిరిజన వర్గానికి చెందిన చిట్టేటి భానుచందర్ అనే వ్యక్తి మనుబోలు మండలం వీరంపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో షిఫ్ట ఆపరేటర్‌గా తాత్కాలికంగా పని చేస్తున్న వ్యక్తిని ఎందుకు తొలగించాల్సి వచ్చింది.. అతనిపై ఆరోపణలు ఏవైనా వచ్చి ఉంటే విచారణ పారదర్శకంగా నిర్వహించాలని వైసిపి ఎస్‌టి విభాగం అధ్యక్షులు, గిరిజన యానాది కుల సంఘాలను ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది కుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఇ వి.విజయన్‌ను కలిసి వైసిపి ఎస్‌టి విభాగం అధ్యక్షులు పాలకీర్తి రవి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విచారణ పారదర్శకా విచారణ చేపట్టి తప్పు జరగకుండా ఉంటే విధుల్లోకి తీసుకోవాలని, తప్పు జరిగి ఉంటే విధుల నుంచి తొలగించి ఆస్థానంలో స్థానికంగా ఉన్న మరో అర్హుడైన గిరిజన యువకుడికి ఉద్యోగావకాశం కల్పించాలన్నారు. కుల సంఘాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయొద్దని గిరిజన యానాది కుల సంఘాలను ప్రతినిధులకు ఆయన హితవు పలికారు. వీరంపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న యువకుడు విధి నిర్వహణలో కొన్ని అనివార్య కారణాల వలన అతనినీ పై స్థాయి అధికారులు అనేకమార్లు హెచ్చరించినట్లు తెలుస్తుందన్నారు. ఈ కారణంగా అతనిని విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. అదే స్థానంలో మరొక చదువుకున్న గిరిజన యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ విషయమై గత రెండు మూడు రోజులుగా కొన్ని గిరిజన సంఘాల ప్రతినిధులు టిడిపి ,జనసేన నేతలు నిరసన తెలియజేస్తూ ,బాధిత యువకుడికి ఉద్యోగం ఇవ్వకపోతే ప్రాణ త్యాగాల కైనా సిద్ధపడతామని చెప్పడం విడ్డూరంగ ఉందన్నారు. గిరిజన కుటుంబాలకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందు లేకపోతున్నారని గ్రహించి అందుకు వారికి ఆధార్ కార్డు లేకపోవడమే అని గ్రహించాలని తెలిపారు ఈ కారణంగా వారందరికీ ఆధార్ కార్డులు ఏర్పాటు చేయించి, సంక్షేమ అభివృద్ధి పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. గిరిజన కులాల అభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తున్న మంత్రి పై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. గిరిజనుల పక్షపాతిగా కాకాని ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నారన్నారు. టిడిపి జనసేన నాయకులుగా ఉండాలనుకుంటే కుల సంఘాల ముసుగుల నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా గిరిజన సంఘాలు, టిడిపి జనసేన నేతలు వీరంపల్లి షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం పై రాద్ధాంతాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నేతలు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతి రావు ఫూలే వర్ధంతి

ప్రజాశక్తి-సీతారామపురం

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.వి. కె.సుధాకర్ బాబు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా నవ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త, సామాజిక దార్శనీకుడు నవ సమాజ నిర్మాణ అభినవ గాంధీ మహాత్మా జ్యోతిరావు పూలేనన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు.

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్

మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని , ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పిలుపునిచ్చారు. మంగళవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని వారు జన సైనికులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు విద్య ఎంతో అవసరం అని భావించిన పూలే ఆ దిశగా మహిళా విద్యకు పాటుపడ్డారన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మన్వర్ బాషా, నగర ప్రధాన కార్యదర్శి కరీం, నగర డివిజన్ ఇన్‌ఛార్జ్ పవన్ యాదవ్, శ్రీకాంత్, కిషోర్, ఉదయ్, దినేష్ , ప్రవీణ్ సాయి, లోకేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా పార్టీ కార్యాలయం , మాగుంట లేఅవుట్ , నెల్లూరు లో విజయ డెయిరీ ఛైర్మన్ శ్రీ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస యాదవ్ , నాగరాజు , రామ్మోహన్ , సీనియర్ నాయకులు హరిబాబు యాదవ్ , క్లస్టర్ ప్రెసిడెంట్ బెజవాడ మేఘనాథ్ సింగ్ , డివిజన్ ప్రెసిడెంట్ పుల్లూరు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు .

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

భారత దేశంలో మహిళలకు సమాన హక్కులు సాధించడంతో పాటు అంటరానితనం, కుల వ్యవస్థల నిర్మూలనకు కృషి చేసి, ప్రజల హక్కుల కోసం పోరాడిన సామాజిక దార్శినికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ చదివి తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, ఇంజినీరింగ్ ఎస్.ఇ సంపత్ కుమార్, మేనేజర్ ఇనాయతుల్లా, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్డు గల మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ చేతివత్తుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడారు.కార్యక్రమంలో వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసులు, క్షౌర వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి జె.సతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక విద్యుత్ భవన్‌లో మహత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.ఇ. వి.విజయన్ ,చీఫ్ జనరల్ మేనేజర్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని , ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు.మహిళా సాధికారతకు విద్య ఎంతో అవసరం అని భావించిన పూలే ఆ దిశగా మహిళా విద్యకు పాటుపడ్డారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు అహర్నిశలు కృషి చేశారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కావలి బెనర్జీ, రూరల్స్ జయకష్ణా రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మన్నెపల్లి శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఉదయ్, బి.సి.నాయకుడు ప్రసాద్ తదితరులు పొల్గున్నారు

అక్రమ రియల్ ఎస్టేట్లు..

-చర్యలకు అధికారులు వెనుకంజ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల కాలంలో అక్రమ లే అవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలకు తిలోదకాలిచ్చి ఏర్పాటు చేస్తున్న వెంచర్లే అధిక శాతం వెలుస్తుండడం గమనార్హం. అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందుకు భిన్నంగా మిన్నకుండి పోతుండడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్దల అండ ఉండడంతో అక్రమ వెంచర్లపై అధి కారులు చర్యలు తీసుకునేందుకు జంకుతున్నట్లు తెలిసింది. ఎద్దల అండ ఉండడంతో ప్రచారం జరుగుతున్న అక్రమ వెంచర్ గురించి సేకరించిన మేరకు వి వరాలు ఇలా ఉన్నాయి..

మండలంలోని నరుకూరు నుంచి కోడూరు వె ళ్లే ఆర్ అండ్ బి రోడ్డు (స్టేట్ బ్యాంక్ పక్కన) సర్వే నంబర్ 7/1, 7/2, 8, 9/ఏ, 9/బి, 10 ఏ లలోని సుమారు 8.50 ఎక రాల్లో కౌస్తుభం ఎస్టేట్స్ డివైన్ సిటీ పేరుతో ఓ వెంచర్ వెలిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మించిన ఈ వెంచర్లో ఇరిగేషన్ శాఖకు సంబంధించి రెండు (న్యూ బాలాజీ రావు) పారుదల కాలువలు వెళుతు న్నాయి. రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఇరిగేషన్ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఈ రెండు పారుదల కాలువలను పూడ్చివేసి ప్లాట్లు నిర్మించడం గమనార్హం. వైసీపీ పెద్దల అండతోనే రియల్టర్లు దర్జాగా ఇరిగేషన్ కాలువలను కబ్జా చే శారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం నేపథ్యంలోనే అధి కా రులు చర్యలు తీసుకొనేం దుకు చొరవ చూపడం లేదని తెలుస్తోంది. వెంచర్ యాజమాన్యం వైసీపీ అధిష్టానం పేర్లు చెప్పి అధికారులపై బెదిరింపులకు పాల్పడుతోందని వినికిడి. ఈ ప్రాంతంలో ఎకరాభూమి విలువ దాదాపు 2 నుంచి 3 కోట్ల రూపాయలు ఉన్నట్లు తెలుస్తోంది. నీటి పారుదల శాఖ అనుమతి లేకుం డా కోట్లాది రూపాయలు విలు వైన ఇరిగేషన్ శాఖ భూమి ఆ క్రమణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ రియల్ ఎస్టేట్ నిర్మాణంపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆ స్తులకు రక్షణ కల్పించాలని నరుకూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వర్షంతో రైతుల్లో ఆనందం..

-కళకళలాడుతున్న పొలాలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వర్షాలు సమద్ధిగా కురవాల్సిన తరుణంలో అందుకు భిన్నంగా వేసవి తలదన్నేలా ఎండలు విరగ్గాశాయి. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా మూడు రోజుల నుంచి వర్షా లు దంచి కొడుతున్నాయి. దాంతో ఉక్కిరిబిక్కిరైన అన్న దాతలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఎంతో ఉపశమనం కలిగించాయి. వర్షభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అందక బోర్ల కింద వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలో కురుస్తున్న వర్షాలు రైతుల్లో హర్షాతి రేకాలను వ్యక్తం చేశాయి. కురుస్తున్న వర్షంతో పైర్లు జీవం పోసుకున్నాయి. రబీ సీజను పురస్కరించుకొని మండలంలో 20-25 ఎకరాల్లో రైతులు వరి సాగు చేప డుతున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలోని చెరువులకు జలకళ వచ్చింది. అంతే కాకుండా ఈ వర్షాలకు పొలాల్లోని బోర్లలో కూడా నీరు పెరి గే అవకాశం ఉంది. దీంతో రై తులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ప్రకతి కూడా సహకరి స్తుండడం అన్నదాతల ఆనం దానికి అవధులు లేకుండా పో యింది. రైతులు వ్యవసాయ పనుల్లో మునిగితేలుతున్నా రు. ఏదేమైనా నిన్నమొన్నటి వ రకు నెలకొన్న వర్షాభావ పరిస్థి తుల్లో దిగాలు పడ్డ రైతులు విరివిగా వర్షాలు కురుస్తుండడం తో సంబరపడుతున్నారు.

'ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం'

ప్రజాశక్తి-సంగం

స్థానిక జెడ్పి హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై ఎంఇఒ జానకిరామ్ పాఠశాల పీడీలతో కలిసి సచివాలయ కార్యదర్శులు ,వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గేమ్స్ కి సంబంధించిన విధి విధానాలను వారికి అవగాహన కల్పించారు. ప్రతి సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం పలు గేమ్స్ నిర్వహించి దానికి సంబంధించిన రూల్స్‌ను వారికి వివరించారు. కార్యక్రమంలో ఎంఇఒ2 మల్లయ్య, హెడ్మాస్టర్ బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలువాయి

మండల కేంద్రమైన..కలువాయి శివ సాయి జూనియర్ కళాశాలలో ఎంపీడీఓ గోవర్ధన్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సచివాలయం, రెవెన్యూ సిబ్బందికి క్రీడల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాని మండల స్పెషల్ అనిత పాల్గొన్నారు. ఆటల నిర్వహణ పై సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను విజయ వంతం చేయాలని చెప్పారు.కార్యక్రమంతో పాటు త్వరలో ఎన్నికల జరగబోతున్నాయని తెలిపారు. బుధవారం ఉదయం బూత్ లెవల్ ఆఫీసర్స్‌కి తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఉందని తప్పక హాజరు కావాలని చెప్పారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నారాయణ, ఎం ఈఓ శేషగిరి, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమఫలాలు అందేలా కృషి

మాట్లాడుతున్న జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కోరారు. మంగళవారం జడ్.పి. సమావేశ మందిరంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ చిగురుపాటి ప్రసన్న అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబందిత శాఖల అధికారులు, చైర్ పర్సన్ కి, స్థాయి సంఘాల సభ్యులైన జడ్.పి.టి.సి సభ్యులకు తెలియజేశారు. వివిధ స్థాయి సంఘాల్లోని సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు అద్భుతంగా ఉన్నాయని, అయితే గ్రామాల నుండి సమీప పట్టణాలకు, మండల కేంద్రాలకు అనుసంధానమైన రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉందని సభ్యులు ఛైర్ పర్సన్ దష్టికి తీసుకువచ్చారు. తొలుత జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ, 334 సచివాలయ భవనాలను, 238 ఆర్ బి కే లను, 142 ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేశామన్నారు. అదేవిధంగా నాబార్డు నిధులతో 32 అంగన్వాడి భవనాలను పూర్తి చేసామన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకుగాను185 కోట్లతో 222 పనులు గుర్తించి 38 ప్యాకేజీలుగా మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్నాయన్నారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపట్టిన పనులను వివరిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు 2 లక్షల 16 వేల కుటుంబాల్లోని 4 లక్షల 11వేల కూలీలకు పని కల్పించామని, ఇందుకుగాను 429 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వై ఎస్ ఆర్ క్రాంతి పథం, వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, జగనన్న పాలవెల్లువ, జగనన్న తోడు, వైయస్సార్ భీమా,వైయస్సార్ పెన్షన్ కానుక తదితర పథకాలు ద్వారా గ్రామీణుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేస్తున్నామన్నారు.పరిశ్రమల శాఖ ప్రగతిని వివరిస్తూ జిల్లాలో భారీ, మెగా పరిశ్రమలు 37,625 కోట్ల రూపాయల పెట్టుబడితో 13833 మందికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు, సింగిల్ డెస్క్ విధానంలో ఇప్పటివరకు 1115 దరఖాస్తులు రాగా, 1080 అనుమతులు మంజూరు చేశామన్నారు.అదేవిధంగా వ్యవసాయ శాఖ, విద్యా శాఖలో నాడు నేడు అభివృద్ధి పనులు, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా జరుగుచున్న పనుల విషయాలపై స్థాయి సంఘ సమావేశాల్లో సంబందిత శాఖల అధికారులు జడ్.పి. చైర్ పర్సన్ కు , సంబందిత కమిటీల జెడ్.పి.టి.సి సభ్యులకు వివరించారు. ఈ సంధర్భంగా జెడ్.పి. చైర్ పర్సన్ శ్రీమతి అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలన్నారు. ఆయా పథకాల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ స్థాయి సంఘ సమావేశాల్లో శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ భూపతి చిరంజీవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీధర్, హౌసింగ్ పిడి నాగరాజు, వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి, డి ఇ ఓ గంగా భవాని, సర్వ శిక్ష ఎపిడి ఉషారాణి, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కొడవలూరు

రాష్ట్రంలో అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి జగన్ ప్రాధాన్యత కల్పిస్తున్నారని వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య స్పష్టం చేశారు. మండలంలోని గుండెలమ్మపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కోడలిలో వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యనిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ఈరోజు రాష్ట్రంలో పేదలు సుఖ సంతోషాలతో ఉన్నారంటే ముఖ్యమంత్రి పేదల కోసం చేపట్టిన పథకాలే కారణమని పేర్కొన్నారు ఎంపీపీ గాలి జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారికి జరిగిన మేలును ఒక్కసారి ఆలోచించుకొని వచ్చే ఎన్నికలలో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి సుబ్రహ్మణ్యం, నాయకులు నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, పేల్లేటి సతీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, వీరి సంపత్ కుమార్, ఎం మల్లికార్జున, సిబ్బంది, వలంటీరులు పాల్గొన్నారు.

అపస్ రాష్ట్ర సహాధ్యక్షుడిగా చక్రపాణి

ప్రజాశక్తి-కొడవలూరు: అపస్ (ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు విజయవాడలో ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో కొడ వలూరు మండలం, నాయుడుపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం చక్రపాణి సహాధ్యాక్షుడిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర సహాధ్యాక్షుడిగా ఎన్నికైన ఆయనను అపస్ మండల శాఖ నాయకులు సిహెచ్ శ్రీనివాసులు మణికంద్రాచారి ఏవి రంగారావు ఎం చంద్రమౌళి రవి ప్రసాద్ ఏ సురేష్ కుమార్ కిరణ్ శోభన్ బాబులు మంగళవారం అభినందించారు.

తల్లుల కమిటీలను ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-కొడవలూరు :నాడు-నేడు కింద విధులు మంజూరైన అంగన్ వాడీ కేంద్రాలలో తల్లుల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.పద్మావతి సూచించారు మండలం లోని యల్లాయపాలెం మజర రామాపురం అంగన్ వాడీ కేంద్రాల్లో తల్లుల కమిటీ కోసం మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగ దివ్య శ్రీ మహిళా పోలీస్ సురేఖ అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట

.ఆడుదాం, ఆంధ్ర క్రీడల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి అని కావలి ఆర్‌డిఒ శీనానాయక్ తెలి పారు. విశ్వనాథరావుపేట సచివాలయం ,బోగోలు సచివాలయంలో జరుగుతున్న ఆడుకుందాం ఆంధ్ర క్రీడల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకట సుబ్బారావు , తహశీల్దార్ హేమంత్ కుమార్ ,స్థానిక ప్రజాప్రతినిధులు గండూరి శ్రీనివాసులు ,పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ భాషా వాలంటరీలు కిషోర్, పెండ్లి శ్రీను, శ్రీవల్లి, సఫియా, సందీప్ ,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ శాఖ ఎఇగా ఉడత మన్మధరావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణం పరిధిలోని విద్యుత్ శాఖ రెగ్యులర్ ఎఇ (అసిస్టెంట్ ఇంజనీర్) గా ఉడుతా. మన్మధరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన .. రైతు కుటుంబానికి చెందిన మన్మధరావు స్వగ్రామం కోవూరు నియోజకవర్గం జిల్లాలో పలు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ నెల్లూరు కార్యాలయం నుంచి బదిలీపై ఆత్మకూరుకి వచ్చారు...

దౌర్జన్యాలు చేస్తే సహించం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ:రౌడీయిజం... దౌర్జన్యాలు చేస్తే సహించ బోమని.. ప్రజలు తెలుసుకున్నారని.. అభివద్ధి ప్రదాత నారాయణకు.. రౌడీయిజం చేస్తున్న అనిల్‌కు ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు నారా యణకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బి ఎల్ వో ల పై దాడికి వ్యతిరేకంగా నెల్లూరు గాంధీ విగ్రహ వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నగరాధ్యక్షులు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మరిచారు..

అనాథ మృతదేహాన్ని తరలించాలని కమిషనర్ హుకుం

కమిషనర్ వైఖరిపై సిపిఎం ఆగ్రహం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సమీపంలో నక్కలోళ్లుగా పిలవబడే తారా సింగ్ సతీమణి నక్కల లక్ష్మి (60) రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. సచివాలయం పక్కన ఖాళీ స్థలంలో మతదేహాన్ని ఉంచుకొని ఆమె కుమార్తె బీమవరంలో ఉంటుంది.తల్లిని కడసారి చూపు కోసం నిరీక్షిస్తూ ఉండగా ఇంతలో మున్సిపల్ సిబ్బంది అక్కడికి వచ్చి కమిషనర్ చెప్పారు ఈ శవాన్ని అర్జెంటుగా తొలగించమంటూ ఒత్తిడి చేశారు.. మరి కాసేపట్లో తమ కుమార్తె వస్తుందని చూసిన తర్వాత ఎత్తుబడి చేస్తామని వారి పిల్లలు వేడుకున్న కూడా ఒప్పుకోమంటూ భీష్మించారు మున్సిపల్ సిబ్బంది... గత 35 ఏళ్లగా బస్టాండ్ మీదనే బతుకుతున్న ఈ నక్కలోళ్ల కుటుంబం లోని ఒక వ్యక్తి చనిపోవడం ఇక్కడ కాక మరెక్కడ పెట్టుకుంటామంటూ వాళ్లు వేడుకుంటున్న తీరు ప్రజల్లో కనికిరం కలిగింది. సమాచారం తెలిసి ఇక్కడికి చేరుకున్న సిపిఎం నేతలు పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఆత్మకూరు నాగయ్య లు తారా సింగ్ కుటుంబానికి మద్దతుగా నిలిచారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్‌కు వారికి సిపిఎం పార్టీ నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది . ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది అక్కడ చేరుకుని సర్దుబాటు చేసి కమిషనర్ ను అక్కడ నుండి పంపించారు. భీమవరంలో ఉన్న కన్నతల్లి కడ చూపును కుమార్తె చూసుకుంటుందని నిరీక్షిస్తుంటే మున్సిపల్ కమిషనర్ కనికరం లేకుండా మతదేహాన్ని తీసివేయాలని చెప్పడం నక్కలోళ్లు , సిపిఎం నేతలు బాధగా ఉందని తెలిపారు.